క్లుప్తంగా

గీతకార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : తాటిచెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలైన నర్సింగుల సోమయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన గీతకార్మికుడు నర్సింగుల సోమయ్య తాటిచెట్టుపై నుంచి పడితీవ్ర గాయాలు కావడంతో శుక్రవారం సీపీఎం నాయకులు బృందం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుడి వైద్యఖర్చుల నిమిత్తం రూ.5లక్షలు ఇవ్వాలని నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట సీపీఎం నాయకులు రవినాయక్, గీతకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీతారాములు, వెంకన్న, శేఖర్, నాగయ్య, మదనాచారి పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కొండమల్లేపల్లి : మండలంలోని కేశ్యతండాలో శుక్రవారం గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల శ్రీనివాస్‌యాదవ్, రమావత్ తులసీరాం నాయక్, మల్లేశ్, వినోద్, శివ, శ్రీకాంత్, లక్ష్మణ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే నేరం

మిర్యాలగూడ అర్బన్ : బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ పి.వెంకటగిరి శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. బాలకార్మికుల నిర్మూలన కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్‌ఐ ఎం.శోభన్‌బాబు ఆధ్వర్యంలో చైల్డ్, లేబర్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో తనిఖీలు నిర్వహించగా 15మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. వారిని పనిలో పెట్టుకున్న ఇటుక బట్టీల యజమానులు, రైస్‌మిల్లుల యజమానులు, మెకానిక్, పాన్‌షాపులు, బంగారుషాపు యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 18ఏళ్లలో పు బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

మాడుగులపల్లి : యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జెడ్పీటీసీ పుల్లెంల సైదులు అన్నారు. మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం నిర్వాహకులతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోటీలు నిర్వహిస్తున్న కందుల వెంకన్న, జాకంటి వీరయ్యను అభినందించారు. గెలుపొందిన జట్లకు బహుమతులు అందించేందుకు ముందుకు వచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ప్రదీప్ కుమార్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్న, నాయకులు మంత్రాల వెంకట్‌రెడ్డి, పుల్లెంల సతీష్, ఏడుకొండలు, రాంబాబు క్రీడాకారులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన సభ్యులు

మాడుగులపల్లి : టీఎస్ యూటీఎఫ్ మాడుగులపల్లి మండల నూతన కమిటీని శుక్రవారం మిర్యాలగూడలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా కుంచం రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా ఎండీ అలీ, ఉపాధ్యక్షులుగా శ్రీలేఖ, వెంకటయ్య, కోశాధికారిగా కోట్యానాయక్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా అందె సైదయ్య ఎన్నికయ్యారు. ఖాళీలను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ చారి, జిల్లా కోశాధికారి శేఖర్‌రెడ్డి తదతరుల పాల్గొన్నారు.

కనిపించని వాహనాల రద్దీ

మాడుగులపల్లి : సంక్రాంతి నేపథ్యంలో ఆంధ్రావైపు వెళ్లే వాహనాలతో రద్దీగా ఉండాల్సిన అద్దంకి–నార్కట్‌పల్లి రహదారి మంగళవారం అందుకు భిన్నంగా కనిపించింది. రాజధాని నుంచి ఆంధ్రాలోని సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ఎక్కువ మంది జాతీయ రహదారి–65 (విజయవాడ–హైదరాబాద్) రహదారిపై వెళ్లడంతో అంతగా వాహనాల రాకపోకలు కనిపించలేదు. మాడుగులపల్లి టోల్‌ప్లాజా వద్ద రోజువారీలానే సాధారణ ట్రాఫిక్ నెలకొంది. దాచేపల్లి, పిడుగురాళ్ల వైపు వెళ్లే ప్రయాణికులు మాత్రమే అద్దంకి–నార్కట్‌పల్లి రహదారిని ఆశ్రయిస్తున్నారని, పిడుగురాళ్ల తరువాత రహదారి మరమ్మతులకు గురికావడంతో గుంటూరు వెళ్లే ప్రయాణికులు సైతం విజయవాడ మీదుగా వెళ్తున్నట్లు తెలిసింది.

వివేకానందుడి జీవితం ఆదర్శనీయం



మిర్యాలగూడ : వివేకానంద విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్, తదితరులు



హాలియా : వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపక బృందం, విద్యార్థులు

హాలియా : స్వామి వివేకానందుడి జీవితం ఆదర్శనీయమని ఎంసీఎం డిగ్రీ, ఆల్ఫా జూనియర్ కళాశాలల ప్రిన్స్‌పాల్ కుకడాల మంజులత పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా హాలియా ఎంసీఎం డిగ్రీ, ఆల్ఫా జూనియర్ కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను శుక్రవారం హాలియా పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ మంజులత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ గంపల సత్యనారాయణ, కొండల్, సాయి ప్రకాశ్ నేత, రామయ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

మిర్యాలగూడ : స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను పట్టణంతోపాటు ఆయా మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో వివేకానంద విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం ఆలగడపలో నిర్వహించిన వివేకానంద జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు యాదగిరిరెడ్డి, పీఏఎస్ చైర్మన్ రామకృష్ణ, రమాదేవిశ్యామ్, ఉదయ్‌భాస్కర్, సైదిరెడ్డి, సత్యానారయణ, ఉమాకర్, సుధాకర్, సుధాకర్, వెంకటేశ్వర్‌రెడ్డి, మదన్‌మోహన్, మురారి, చంద్రయ్య, భద్రయ్య పాల్గొన్నారు.

డిండి : స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని దొంతినేని నరసింహారావు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్, అధ్యాపకులు సంతోష్‌కుమార్, కృష్ణయ్య, పాండురంగయ్య, ఆంజనేయులు, రెడ్యా, బాలరాజు, ఏబీవీపీ డిండి శాఖ నాయకులు కార్తీక్,సన్నీబాబు పాల్గొన్నారు.



త్రిపురారం : పెద్దదేవులపల్లిలో స్వామి వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ రాము



పెద్దఅడిశర్లపల్లి : స్వామి వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషన్ యూత్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.హరిబాబు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ టి. వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, తెలుగు లెక్చరర్ హామునాయక్, శ్రీనివాసచారి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య యువజన సంఘం నాయకులు షేక్ ఫయాజ్, కొండమీది శంకర్, బచ్చనబోయిన శ్రీను, వెంకట్‌రెడ్డి, యాదయ్య, మహేశ్, శివ పాల్గొన్నారు.

యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

త్రిపురారం : ప్రస్తుత సమాజంలో నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని పెద్దదేవులపల్లి ఎంపీటీసీ అంబటి రాము అన్నారు. శుక్రవారం ఆ గ్రామంలో ప్రజలతో కలిసి స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, సింగం వెంకన్న, కూరపాటి సైదులు, ఠాకూర్ రమేష్ సింగ్, కోరెపల్లి సతీష్, ఇరిగి కాంత్రి కుమార్, సింగ్ చంద్రమౌళి, సింగ్ మహేష్, గంగుల బ్రహ్మ తేజ, అంబటి మహేష్, బోగోజు కళ్యాణ్, అంబటి సాయి కిరణ్, ఐతగాని సందీప్, తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో..

దేవరకొండ : వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో దేవరకొండలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పెద్దఅడిశర్లపల్లి : స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఐ రంజిత్‌రెడ్డి, సూర్య హాస్పిటల్ డాక్టర్ వెంకట్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి, యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రాంభించారు.

స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండలోని అసోసియేషన్ కార్యాలయంలో స్వామి వివేకానద జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల శ్రీధర్‌గౌడ్, కృష్ణకిశోర్, నిరంజన్, ఉమా మహేష్, భాస్కర్‌రెడ్డి, సురేష్, క్రాంతి, వాసు, నరసింహా, జయలక్ష్మి, కవిత, శ్రీకాత్ పాల్గొన్నారు.



డిండి : వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



మిర్యాలగూడ అర్బన్ : స్వామి వివేకానంద చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్



కొండమల్లేపల్లి : కేక్ కట్ చేస్తున్న జన చైతన్య యువజన సంఘం సభ్యులు

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



మిర్యాలగూడ : మిషన్ భగీరథ అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : నియోజకవర్గంలోని ఆయా గ్రామాలతోపాటు మిర్యాలగూడ పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పట్టణంలో మిషన్ భగీరథ అధికారులతో, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో చేపట్టిన మిషన్ భగీరథతో కూడా ప్రజలకు తాగునీటి సమస్య తప్పడం లేదన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తినట్లయితే వెంటనే అధికారులు పరిష్కరించాలన్నారు. ఈ సీజన్‌లో వర్షాలు సరిగా కురవకపోవడంతో సాగర్ జలాశయంలో నీటి స్టోరేజీ తక్కువగా ఉన్నందున చాలా మంది రైతులు బోర్ల ద్వారా పంటలను సాగు చేస్తున్నారని, రానున్న వేసవి కాలంలో భూగర్భజలాలు తగ్గి తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోని వివిధశాఖల అధికారులు సమన్వయంతో సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ సీఈ మధుబాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, డీఈ సాయిలక్ష్మి, ఏఈలు పాల్గొన్నారు.

ఎన్నెస్పీ క్యాంప్ గ్రౌండ్ అభివృద్ధికి కృషి

పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంప్ గ్రౌండ్ రిజిస్టర్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి నోట్ పుస్తకాలు అందించి గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాంప్ గ్రౌండ్‌ను ప్రత్యేకంగా పరిశీలించి గ్రౌండ్‌లో క్రీడాకారులకు తాగునీటి వసతి, మరుగుదొడ్లు, పాదచారులకు ఇబ్బందులు లేకుండా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆతీఫ్, మోసిన్‌అలీ, అధ్యక్షుడు దశరథనాయక్, కౌన్సిలర్ జాని, శ్రీనివాస్, మురళి పాల్గొన్నారు.

రవీందర్‌రెడ్డి, నాగార్జునల మృతి బాధాకరం



రవీందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని చిల్కమర్రి గ్రామంలో ఇటీవల మృతి చెందిన దూదిపాల రవిందర్‌రెడ్డి, ఇరిగి నాగార్జునల మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు నర్సింహారెడ్డి, సిరాజ్‌ఖాన్, గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ కేతావత్ విజయలక్ష్మిమూనా, దూదిపాల రాజేందర్‌రెడ్డి, కొర్ర బాలకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, ధనుంజయ, రమేష్, లింగయ్య, మహేష్, తిరుమల్‌రెడ్డి, కొండల్, పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

చందంపేట : నేరెడుగొమ్ము మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అనంతరం సర్పంచులు, అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, జెడ్పీటీసీ బాలునాయక్, ఎంపీడీఓ ఝాన్సిలక్ష్మిబాయి, తహసీల్దార్ అరుణమ్మ, నర్సింహారెడ్డి, బాలయ్య, వెంకటయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఈ పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలి



దామరచర్లలో ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ కల్యాణ్‌చక్రవర్తి

మిర్యాలగూడ : ఫర్టిలైజర్స్ షాపుల యాజమానులు తప్పనిసరిగా ఈ పాస్ ద్వారానే ఎరువులు, యూరియా విక్రయించాలని ఏఓ బి.కల్యాణ్‌చక్రవర్తి అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడారు. దుకాణ యజమానులు క్రమం తప్పకుండా రికార్డుల నిర్వహణ చేయాలని ఆదేశించారు. గోదామ్‌లో స్టాకు, ఈపాస్‌లో స్టాక్ సరితూగే విధంగా డీలర్లు ఏరోజుకారోజు స్టాక్ రిజిష్టర్‌లో నమోదు చేయాలని కోరారు. ప్రస్తుత వాతావరణంలో చలి ఎక్కువగా ఉన్నందున వరికి అగ్గి తెగులు సోకుతుందని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లయితే తెగుళ్లను నివారించుకోవచ్చన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుక



కేక్ కట్ చేస్తున్న జానారెడ్డి, శంకర్‌నాయక్

నాగార్జునసాగర్ : మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి నివాసంలో ప్రియాంకగాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుందూరు జానారెడ్డితో పాటు డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పెద్దవూర మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, జిల్లా యువజన అధ్యక్షుడు రాజా రమేశ్, శంకర్, బాలాజీ, సురేష్, నాగరాజు, ఉంగరాల శ్రీను, జంగయ్య, జానకిరెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మిర్యాలగూడ అర్బన్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బంగారు గడ్డలో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఈ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చిలుకూరి సక్కుభాయమ్మ, ఎస్‌కె జావీద్, నర్సింగ్ బలరాం, బాలు, కృష్ణ, గణేష్, బిక్షం, బత్తిని సోమదేవి, సుజాత, సునీత, పరమేష్ పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు



నాగార్జునసాగర్ : సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో హరిదాసు వేషధారణలో విద్యార్థి



మిర్యాలగూడ : మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని సెయింట్ జోసెఫ్‌స్కూల్, డీఏవీ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఆచార సంప్రదాయాలను అనుసరిస్తూ సంక్రాంతి పండుగను జరుపుకునే విధానాన్ని విద్యార్థులకు తెలిసేవిధంగా ఇళ్ల ముందు రంగవల్లులు వేయడం, భోగిమంటలు, బసవన్నలు నృత్యాలు, భోగిపండ్లు పోయడం, హరిదాసులకు భిక్ష అందజేయడం లాంటివి విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమాలలో జెన్‌కో సీఈ మంగేష్‌కుమార్, ఎస్ఈ రఘురాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మినా' లో సంక్రాంతి వేడుకలు

మిర్యాలగూడ : పట్టణంలోని మినా మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి వేడుకలను విద్యార్థినిలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు సంక్రాంతి, మెహందీ పోటీలను నిర్వహించగా గెలుపొందిన విద్యార్థినిలకు కళాశాల చైర్మన్ ఎండి.మహమ్మద్‌అలీ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట నిపుణులు సందీపారెడ్డిలు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ షలాబూతుల్, అధ్యాపకులు పూజ, మణిచందన, యాస్మిన్, భవాని, రమాదేవి, ఆస్మా, విప్లవ తదితరులు పాల్గొన్నారు.



గుర్రంపోడు : గౌతమ్ స్కూల్ లో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు, టీచర్లు

గౌతమ్ మోడల్ స్కూల్ లో..

గుర్రంపోడు : గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో సంక్రాంతి సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రైమరీ విద్యార్థులకు రెడ్ కలర్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎన్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్, టీచర్లు మానస, రాజశేఖర్, యాదగిరి, చైతన్య, శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



హాలియా : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతి



మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ రేవతి

హాలియా : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సీడీపీఓ గంధం పద్మావతి, వార్డు కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్ అన్నారు. అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం అనుముల తండాలో మహిళా సాధికారతపై మహిళలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మహిళలు తమ స్వశక్తిపై నిలబడి కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. ఫోక్సో చట్టం గురించి, లింగ వివక్షతపై సఖీ 181 గురించి, రక్తహీనత, అమ్మాయిల చదువు, ఆరోగ్యం, 18ఏళ్ల లోపు అమ్మాయిల కు వివాహం చేయడం వల్ల శారీరక ఎదుగుదల ఉండదని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్స్ కవిత, హనిమి, మంజుల, పద్మమ్మ, మహిళలు, కిశోర బాలికలు తదితరులు ఉన్నారు.

త్రిపురారం : మహిళలు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణిస్తూ, స్వయం ఉపాధి మార్గాల ద్వార ఆర్థికాభివృద్ధి సాధించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఫరిదా బేగం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దామరచర్ల ఐసీడీఎస్ పాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లోని మహిళలు, గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ సిబ్బంది సూచనలు పాటిస్తూ పోషక విలువలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, నాగమణి, విజయ లక్ష్మీ, అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రీ స్కూల్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రీ స్కూల్ విద్య అందిస్తున్నామని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలకు మహిళా సాధికారతపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రతీ పిల్లవాడిని నాలుగేళ్ల వరకు అంగన్‌వాడీ కేంద్రానికే పంపించాలని, ఇక్కడే ఎల్‌కేజీ, యూకేజీ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. 18ఏళ్లు నిండిన తరువాతనే అమ్మాయిలకు వివాహాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ యాదమ్మ, టీచర్లు కళావతి, రమణ, ఝాన్సీ, పుష్పలీల, బాలికలు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తల్లులకు, గర్భిణులకు, కిశోర బాలికలకు మహిళ సాధికారతపై, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో, ఆశవర్కర్ల వద్ద పేరు నమోదు చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకోని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభా, రమాదేవి, మణెమ్మ, నారాయణమ్మ, రేణుక, తల్లులు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతి

మహిళలు స్వయం ఉపాధితో లబ్ధి పొందాలి

మిర్యాలగూడ : మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని స్వయం ఉపాధితో లబ్ధి పొందాలని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ పి.రేవతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మహిళ సాధికారితపై, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి మాట్లాడారు. గర్భిణులు సిరేయన్ వల్ల కలిగే నష్టాలను వివరించి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు చేసుకుంటే కలిగే ఉపయోగాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్, సైదమ్మ, అహ్మదిబేగం పాల్గొన్నారు.

కొనసాగుతున్న అయోధ్య అక్షింతల పంపిణీ



పెద్దఅడిశర్ల పల్లి : అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు సీతారాముల దేవాలయం నుంచి అయోధ్య అక్షింతలను శుక్రవారం మండలంలోని 43 గ్రామాలకు రామ భక్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించి అక్షింతలు దేవుడి దగ్గర ఉంచి కుటుంబ సభ్యులపై చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామ భక్తులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని అవంతీపురంలో శుక్రవారం శ్రీ అయోధ్య రాముడి తలంబ్రాలను ఘనంగా ఊరేగించారు. గ్రామ ప్రజలు సన్నాయి మేళాలు, డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మండలంలోని అవంతీపురం గ్రామంలో శ్రీ అయోధ్య రాముడి అక్షింతలను శుక్రవారం భక్తులు ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. పట్టణంలోని ఈదులగూడలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కూడార్తె పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ బండి కృష్ణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ అర్బన్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎఐఎఫ్‌డీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోతుగంటి కాశీ, వస్కుల భరత్ అన్నారు. శుక్రవారం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా విద్యారంగంలో సమస్యలు మారలేదని, పెండిగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. యూనివర్శిటీలకు అధిక గ్రాంటులు విడుదల చేసి బలోపేతం చేయాలని, తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, సురెందర్, ఇమ్మానియల్, సందీప్, అఖిల్, అభి, పాల్గొన్నారు.